రాగం :    తాళం :    గానం :
రచన : కలగ కృష్ణమోహన్    సంగీతం : కె. రామాచారి

# 47. మాట

ప ॥ మాటవెనుక మౌనంలా మౌనంలో గానంలా
కదిలేవు మెదిలేవు మదిని ప్రేమ ధ్యానంలా ॥ మాట ॥

చ ॥ 1 పలకరించు చూపులతో హృదయవీణ సవరించి
పరిమళించు నవ్వులతో చేరదీసి లాలించి
నిదురవిడచి రేయికడచి వికసించే ఉదయంలా
కదిలేవు మెదిలేవు మదిని ప్రేమ ధ్యానంలా ॥ మాట ॥

చ ॥ 2 కలలన్నీ పుప్పొడులై రాలిపోవు వేళలలో
నన్నునేను మరచిపోయి కాలిపోవు వేళలలో
ఎదలోపల లోలోపల విరియు ఆశాకుసుమంలా
కదిలేవు మెదిలేవు మదిని ప్రేమ ధ్యానంలో ॥ మాట ॥